ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
ఎన్.టి.ఆర్ జిల్లా వార్తలు
బుధవారం 6 మే 2026

గ్రేటర్ విజయవాడపై స్పష్టత వచ్చింది. ఇప్పటి వరకు నెలకొన్న అనిశ్చితి తొలగిపోయింది. నగరానికి గ్రేటర్ హోదా ఇచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అతి త్వరలోనే విజయవాడ గ్రేటర్ ప్రక్రియ ప్రారంభం కానుంది. రాజమండ్రి టీడీపీ ప్రజాపతి నిధుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మేరకు స్పష్టత ఇవ్వటంతో.. ఇప్పటి వరకు నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది.

గ్రేటర్ చేశాకే ఎన్నికలు!

గ్రేటర్ విజయవాడపై స్పష్టతనిచ్చిన ప్రభుత్వం

కార్పొరేషన్, విలీన గ్రామ పంచాయతీలకు ఎన్నికలు లేనట్టే!



- జనగణన పూర్తయ్యాకే గ్రేటర్ నోటిఫికేషన్
- ఇప్పటికే 64 నుంచి 86 డివిజన్లకు పెంచుతూ డ్రాఫ్ట్ సిద్ధం చేసిన వీఎంసీ
- గ్రేటర్ విజయవాడ అయితే 120 డివిజన్లకు పెరిగే అవకాశం
- 61.88 చ.కిలోమీటర్ల నుంచి 661.79 చ.కిలోమీటర్లుగా విస్తీర్ణం
- గ్రేటర్ విజయవాడను ప్రకటించడానికి ఏడాది సమయం పట్టే అవకాశం!

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): గ్రేటర్ విజయవాడపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. నగరానికి గ్రేటర్ హోదా ఇచ్చిన తర్వాతే ఎన్నికలు జరపనున్నట్లు స్పష్టం చేసింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు వీఎంసీ, విలీన గ్రామాల్లో లేనట్టేనని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. ఇటీవల ఎన్టీఆర్ జిల్లా కూటమి ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో విజయవాడ గ్రేటర్ ఆంశాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సీఎం చంద్రబాబు దగ్గర ప్రస్తావించారు. గ్రేటర్ ప్రక్రియను చేపడితే ఎన్నికలను ఆపవలసి వస్తోందన్న అభిప్రాయం సీఎం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఆపకుండా గ్రేటర్ చేస్తే.. ఆ తర్వాత సమస్యలు వస్తాయన్న అనుమానాలను ప్రజాప్రతినిధులు, అధికారులు వ్యక్తం చేశారు. విజయవాడ నగరంలో మొత్తం 75 గ్రామ పంచాయతీలను విలీనం చేయాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఈ పంచాయతీలన్నింటికీ ఎన్నికలను ముందే నిర్వహించి ఆ తర్వాత గ్రేటర్ ప్రక్రియను ప్రారంభిస్తే **మిగతా 6లో..**



పదిరెట్లు పెరిగిన విస్తీర్ణం

విజయవాడ నగరం 1981లో కార్పొరేషన్ హోదాను సాధించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు నాలుగున్నర దశాబ్దాల కాలం పాటు విజయవాడ నగరం కేవలం 61.88 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోనే ఉంది. గ్రేటర్ విజయవాడ ద్వారా ఒక్కసారిగా విజయవాడ నగర పరిధి పది రెట్లు పెరుగుతుంది. మొత్తంగా 661.79 చదరపు కిలోమీటర్లు అవుతుంది. విజయవాడ నగరం ఇప్పటికే 61.88 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న నేపథ్యంలో గ్రేటర్ విలీన గ్రామాల పరిధిలో 599.91 చదరపు కిలోమీటర్ల మేర అదనంగా కలిపాల్సి ఉంది. గన్నవరం మండలంలో అత్యధికంగా 157.08 చదరపు కిలోమీటర్లు, విజయవాడ రూరల్ మండలంలో 122.56 చదరపు కిలోమీటర్లు, ఇబ్రహీంపట్నం మండలంలో 77.66 చదరపు కిలోమీటర్లు, కంకిపాడు మండలంలో 65.7 చదరపు కిలోమీటర్లు, పెనమలూరు మండలంలో 64 చదరపు కిలోమీటర్లు, విజయవాడ రూరల్ (కృష్ణా)లో 62.51 చదరపు కిలోమీటర్లు, ఉంగుటూరు మండలంలో 26.68 చదరపు కిలోమీటర్లు, జి.కొండూరు మండలంలో 23.72 చదరపు కిలోమీటర్ల మేర గ్రేటర్ విజయవాడలో అంతర్భాగమవుతుంది.

వేదాద్రి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునే యాత్రికుల కోసం జడ్పీ నిధులతో నిర్మించిన పంచాయతీరాజ్ అతిథి గృహం అక్రమార్కుల పరమైంది. విద్యుత్, నీటి కనెక్షన్లు ఇవ్వకుండానే దాదాపుగా పూర్తయిన భవనాన్ని కొందరు అధికారులు వదిలేయడంతో వీరు దొడ్డిదారిన వీటిని ప్రైవేటు వ్యక్తులకు అద్దెలకు ఇచ్చి ఆదాయం పొందుతున్నారు. దశాబ్దంపైగా సాగుతున్న ఈ వ్యవహారంపై స్థానికులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడం, ఓఅండ్ఎం పంపింగ్ స్కీమ్ నిర్వాహకులు విద్యుత్ కనెక్షన్ కట్ చేయడం విషయాన్ని పంచాయితీ వడబోస్తోంది.

అక్రమార్కుల పరం

వేదాద్రిలో దశాబ్దం కిందట భక్తుల కోసం గెస్ట్ హౌస్ నిర్మాణం

- విద్యుత్, నీటి కనెక్షన్లు ఇవ్వకుండానే వదిలేసిన జడ్పీ అధికారులు
- ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి రూ.2 కోట్ల విలువైన అతిథి గృహం
- అక్రమంగా విద్యుత్, నీటి కనెక్షన్లు ఏర్పాటు
- అసాంఘిక శక్తులకు అద్దెకు ఇస్తున్నట్లు ఎమ్మెల్యేకు ఫిర్యాదులు
- అక్రమ విద్యుత్ కనెక్షన్ కట్ చేసిన ఓఅండ్ఎం పంపింగ్ స్కీమ్ నిర్వాహకులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): వేదాద్రి లక్ష్మీనరసింహ స్వామి యజ్ఞక్షేత్రానికి వస్తున్న యాత్రికులను దృష్టిలో పెట్టుకుని దాదాపు రెండు దశాబ్దాల కిందట జిల్లా పరిషత్ అధికారులు వేదాద్రిలో ఒక అతిథి గృహాన్ని నిర్మించారు. జీ ప్లస్ 1 విధానంలో 12 గదులతో ఏర్పాటు చేశారు. అప్పట్లోనే ఏసీలను కూడా కొనుగోలు చేసి బిగించారు. చివరకు, మందిపిటే కనెక్షన్ మాత్రమే ఇవ్వలేదు. ఏం జరిగిందో తెలియదు గాని ఆ తర్వాత జడ్పీ, పంచాయతీరాజ్ అధికారులు రూ.2 కోట్ల విలువైన ఈ గెస్ట్‌హౌస్‌ను వదిలేశారు. కాల క్రమంలో ఆ భవనం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఒక్కో ప్రైవేటు వ్యక్తి తెరపిదిపకు వచ్చి గెస్ట్‌హౌస్‌ను అనధికారికంగా నిర్వహిస్తున్నారు. యాత్రికులకు అద్దెకు ఇచ్చి డబ్బులు వసూలు చేసుకుంటున్నారు. జడ్పీకి కానీ, పంచాయతీరాజ్‌కు కానీ నయా పైసా చెల్లించటం లేదు. ఇలా ప్రతి రోజూ అద్దెలకు ఇస్తూ వేలాది రూపాయలను వసూలు చేస్తున్నారు. యాత్రికుల ముసుగులో అసాంఘిక శక్తులు కూడా వీటిలో తిష్టవేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. **మిగతా 6లో..**

ఎమ్మెల్యే దగ్గరకు పంచాయితీ

ఇటీవల కాలంలో తరచూ ఇక్కడ జరుగుతున్న వ్యవహారాలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళుతున్నారు. తరచూ ఫిర్యాదులు వస్తుండటంతో ఆయన దీనిపై విచారణ జరిపినట్లు తెలుస్తోంది. ఓఅండ్ఎం స్కీమ్ నుంచి అక్రమంగా విద్యుత్ వాడుకుంటుండటంతో దానిని నిర్వహిస్తున్న నిర్వాహకులు అక్రమ విద్యుత్ కనెక్షన్‌ను కట్ చేయించినట్లు సమాచారం. దీంతో అతిథి గృహం నడుపుతున్న వ్యక్తి ఈ అంశాన్ని ఎమ్మెల్యే దగ్గర పంచాయితీ పెట్టినట్లు తెలిసింది. మళ్లీ అక్రమంగా ఓఅండ్ఎం స్కీమ్ నుంచి విద్యుత్ కనెక్షన్ లాగేయడం మంగళవారం ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. ఈ ప్రయత్నాన్ని ఓఅండ్ఎం స్కీమ్ నిర్వాహకులు అడ్డుకున్నట్లు తెలిసింది.

పాలి సెట్‌లో అమ్మాయిల హవా

ఎన్టీఆర్ జిల్లాలో 94.74 శాతం మంది ఉత్తీర్ణత

కృష్ణాలో 94.13 శాతం నమోదు

విజయవాడ, మే 5 (ఆంధ్రజ్యోతి): పాలిసెట్‌లో అమ్మాయిలు సత్తా చాటారు. రెండు జిల్లాల్లోనూ ఉత్తీర్ణత శాతంలో అబ్బాయిల కంటే అమ్మాయిలే ముందంజలో ఉన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 7,467 మంది పరీక్షలు రాగా, 6,909 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 94.74 శాతంతో 2,812 మంది బాలికలు, 92.53 శాతంతో 6,909 మంది బాలురు పాసయ్యారు. తొలి మూడు ర్యాంకుల్లో అబ్బాయిలే ఉండటం గమనార్హం. కృష్ణాజిల్లాలో మొత్తం 5,267 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 94.13 శాతంతో 1,989 మంది బాలికలు, 90.60 శాతంతో 2,840 మంది బాలురు ఉత్తీర్ణులయ్యారు.

పేట.. పర్యాటక కోట! 6

12 ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత 8

నెలాఖరుకు 60 శాతం ల్యాండ్ పూలింగ్

ఇప్పటికే 3 గ్రామాల్లో 40శాతం పూలింగ్ పూర్తి

- గ్రామ కంఠం, రోడ్డు నిర్వాసితుల సమస్యలు పరిష్కారం
- 29 గ్రామాల్లో సీఆర్డీఏ కమిషనర్ సమావేశాలు
- దశల వారీగా మౌలిక సదుపాయాల కల్పనకు ఆదేశం
- సీఆర్డీఏ త్రిసభ్య కమిటీ సమావేశం నిర్ణయం
- పాల్గొన్న కేంద్రమంత్రి పెమ్మసాని, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణి

గుంటూరు(రాజధాని), మే 5(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి విస్తరణ నేపథ్యంలో తుళ్లూరు, అమరావతి మండలంలో జరుగుతున్న రెండో దశ ల్యాండ్ పూలింగ్‌ ఈ నెల చివరి నాటికి 60 శాతం పూర్తవుతుందని మంత్రి నారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలోని భూ సంబంధిత సమస్యలు, గ్రామ కంఠాల అంశాలు, మౌలిక వసతుల అభివృద్ధిపై సీఆర్డీఏ కార్యాలయంలో మంగళవారం త్రిసభ్య కమిటీ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి నారాయణ, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. రాజధాని పరిధిలో ఉన్న గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు, రోడ్ల నిర్మాణం, విస్తరణ, ఇతర అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రభావితమవుతున్న నిర్వాసితుల సమస్యలు, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సీఆర్డీఏకి కొత్త కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన విజయ రామరాజు రాజధాని గ్రామాల్లో రైతులతో నేరుగా సమావేశాలు నిర్వహిస్తారని చెప్పారు. గ్రామ కంఠాల సమస్యలు, ఎఫ్‌ఎసీఎల అంశాలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి విషయాలపై అధికారులు స్వయంగా గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించాలని కమిటీ సూచించినట్లు తెలిపారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ, రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని, తద్వారా స్థానిక సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకోవచ్చని కమిషనర్‌కు సూచించినట్లు చెప్పారు. నేరుగా కమిషనర్ రైతులతో సమావేశమైతే వారి సమస్యలు సున్నితంగా అర్థమవుతాయని, పరిష్కారం సులువవుతుందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతులు, కల్యాణ మండపాలు, కమ్యూనిటీ హాళ్లు, వాటర్ పార్కులు, చెరువుల శుశ్రూషా ఏర్పాటు వంటి పలు అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేసినట్లు వెల్లడించారు. రైతులు తీసుకువచ్చే సమస్యలు వ్యక్తిగత స్థాయిలో పరిష్కరించడం కష్టమని, ప్రభుత్వం రూపొందించిన పాలసీ ప్రకారమే సమస్యలకు పరిష్కారం అందిస్తామని, వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వబోమని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. అన్ని ఎల్‌పీఎస్ జోన్లలో పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ తెలిపారు. ప్రస్తుతం మూడు గ్రామాల్లో ల్యాండ్ **మిగతా 6లో..**

పది విజేతల విమానయానం

విద్యార్థుల్లో ఉత్సాహం నింపేందుకు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య వినూత్న ఆలోచన 8

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నందిగామ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉత్తమ మార్కులు తెచ్చుకున్న విద్యార్థులను వరుసగా రెండో ఏడాది విమానం ఎక్కించారు. సొంత ఖర్చులతో విజయవాడ నుంచి హైదరాబాద్ టూర్ నిర్వహించి విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు.

ఆర్థిక మోసాలకు నయా రూపం

ఆర్థిక నేరాల్లో ఆరితేరిన 'మారం'

- వ్యాపార సంస్థల ధ్రువీకరణ పత్రాల ట్యాంపరింగ్
- ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల నుంచి రుణాలు
- రుణాల ద్వారా వచ్చిన డబ్బులతో జల్సాలు
- కేసులున్నా పదేపదే అవే నేరాలు

(ఆంధ్రజ్యోతి - విజయవాడ): ఒక వ్యాపారం మొదలుపెడతారు. నరుకును కొనుగోలు చేసే ఏజెన్సీలతో పరిచయాలు పెంచుకుంటారు. ఆయా ఏజెన్సీల బ్యాంకు ఖాతాల వివరాలు, జీవన్ వివరాలు సంపాదిస్తారు. వాటిని ఉపయోగించుకుని నకిలీలకు నయా రూపం ఇస్తారు. ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల నుంచి లక్షలాది రూపాయలను రుణాలు పొందుతారు. ఇదీ గుంటూరుకు చెందిన మారం మోహన్ అండ్ గ్యాంగ్ ఆర్థిక మోసాల తీరు. మోహన్‌తో పాటు పది మంది కలిసి ఒక గ్యాంగ్‌గా ఏర్పడి ఈ మోసాలు చేస్తున్నారు. ఇటీవలే ఈ గ్యాంగ్‌లో మోహన్‌తోపాటు కొత్తవలస శ్రీనివాసరావును పైలర్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల చేస్తున్న చర్యత్వంలో మారం చేసిన మోసాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి.

ఇదీ నేరాల తీరు

మారం మోహన్ గుంటూరు జిల్లాలో వస్త్రదుకాణం నిర్వహించేవాడు. కోవిడ్ సమయంలో వ్యాపారంలో నష్టం వచ్చింది. తర్వాత మరికొంత మంది స్నేహితులతో కలిసి ఒక గ్యాంగ్‌ను ఏర్పాటు **మిగతా 6లో..**

చిన్నారి ప్రాణం తీసిన నిందితుడి అరెస్టు

రిమాండ్‌కు తరలింపు

గన్నవరం నుంచి సత్యనారాయణపురం పీఎస్‌కు కేసు బదిలీ

నిందితుడు వంశీ

విజయవాడ, మే 5 (ఆంధ్రజ్యోతి): వివాహేతర సంబంధంలో మొదలైన వివాదంలో 18 నెలల చిన్నారి ప్రాణం తీసిన కేసులో నిందితుడ్ని సత్యనారాయణపురం పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. గన్నవరంలోని కోనేయ్య చెరువు ప్రాంతానికి చెందిన బల్లాని తరుణ్‌కుమార్ తాపీమేస్త్రీ. విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లోని వాంబేకాలనీకి చెందిన ఆశాజ్యోతిని ప్రేమించి నాలుగేళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. వారికి ఒక బాబు, 18 నెలల పాప హర్షిత ఉన్నారు. తరుణ్‌కు స్నేహితుడైన ఇనిజు వంశీతో ఆశాజ్యోతి వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ విషయం కరిని బీఆర్ఎస్ రోడ్డులో ఒక గదిలో కాపురం పెట్టారు. నెలరోజుల క్రితం ఆశాజ్యోతి హర్షితను తీసుకుని వాంబేకాలనీలో వున్న తల్లిదండ్రుల వద్దకు వచ్చింది. గత నెల 24న గన్నవరం వెళ్లి బాబును తీసుకుని వచ్చింది. వంశీతో కలిసి బీఆర్ఎస్ రోడ్డులో ఉంది. ఆమె పిల్లలతో పుట్టింట్లో ఉందని భర్త తరుణ్ భావించాడు. 29న వంశీ, ఆశాజ్యోతి మధ్య వివాదం జరగడంతో ఆమెను కొట్టబోయాడు. ఈ క్రమంలో వంశీ చేయి బాలిక చెంపపై తగిలింది. ఆ దెబ్బకు హర్షిత వెళ్లి గోడకు తగిలి స్పృహ కోల్పోయింది. వెంటనే ఆశాజ్యోతి తన భర్త తరుణ్‌కుమార్‌కు వీడియో కాల్ చేసి హర్షితకు ఊపిరాడడం లేదని, శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతుందని చెప్పింది. తరుణ్ తన తమ్ముడు దినేష్‌కు విషయం చెప్పి ఆటోలో బీఆర్ఎస్ రోడ్డుకు పంపాడు. రామకోటి మైదానం వద్ద ఆశాజ్యోతితో పాటు పిల్లలను ఆటోలోకి ఎక్కించుకుని గన్నవరం తీసుకొచ్చాడు. **మిగతా 6లో..**

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

డ్రైవ్డ్ ఆన్‌సైట్, రికవరీ బ్రాంచ్, 3వ అంతస్తు, కెఫెసి కాంప్లెక్స్, సూర్యప్రకాష్ స్టేజ్, గుడివాడ నగర రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. ప్రాణవ్ కుమార్ (టీస్ మేనేజర్), మొబైల్ నెం. : 81217 65159
బాహనములు తనిఖీ కొరకు : 83328 35007

ఇ-వేలం ద్వారా వాహనములు అమ్మకం (హైపోథికేషన్)

ఈ దిగువ ఉదహరించిన ఋణగ్రహీత వాహనములు కొనుగోలు కొరకు ఋణసౌకర్యము పినియోగించుకున్నారు. ఋణగ్రహీత ఋణము యొక్క వాయిదాలు చెల్లించుటలో విఫలమైనారు. కావున ఖ్యాతు వారిచే సదరు వాహనములు బహిరంగ వేలంలో వేలం ద్వారా వేలం చేయుటకు ఈ దిగువ తేదీన నిర్ణయించుటమైనది.

మం.	రిజిస్ట్రేషన్ నెం.	కంపెనీ / మోడల్	మోడల్	రిజర్వు ధర	ధరావత్తు
1	AP 39 UL 4968	ASHOK LEYLAND LTD/ VK2011.4T6R/ DIESEL/ BUS	2022	Rs. 11,00,000/-	Rs. 1,10,000/-
2	AP 39 UL 4986	ASHOK LEYLAND LTD/ VK2011.4T6R/ DIESEL/ BUS	2022	Rs. 11,00,000/-	Rs. 1,10,000/-

1 ఋణగ్రహీత(ల) పేరు : మెస్సర్స్ క్రాకోజీస్ ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ : శ్రీమతి కర్ర అంజలి ప్రియ దర్శిని, భర్త : సాయిబాబు

వాహనములు తనిఖీ చేయు ప్రదేశం: శ్రీరామ్ ఆటోమాల్, గుంటూరు.
గమనిక : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల రవాణా శాఖ వారిచే రిజిస్టర్ చేయబడిన AP 39 UL 4968 వాహనం తాలూకు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (RC) మరియు ఇన్సూరెన్స్ పాలసీ వివరాలు ఈ-వేలం ప్రకటన విడుదల తేదీ అనగా 29.04.2026 నాటికి అధికారిక వెబ్‌సైట్ (parivahan.gov.in) ద్వారా ధృవీకరించబడినవి. ఈ వాహనం రిజిస్ట్రేషన్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ పరిధిలో ఉన్నప్పటికీ, వాహనం ప్రస్తుతం ఉన్న స్థితిలో (As is where is) మరియు ఉన్న చోటనే (As is where is) విక్రయించబడుతుంది. వాహనం ప్రస్తుత స్థితి, ఇంజిన్ పనితీరు, టైర్ల పరిస్థితి, ఇతర భాగాల నాణ్యత లేదా ఏవైనా లోపాలకు సంబంధించి బ్యాంక్ ఎటువంటి హామీ లేదా బాధ్యత వహించదు. వేలంలో పాల్గొనే ముందు బిడ్డర్లు వాహనాన్ని స్వయంగా పరిశీలించి, దాని పరిస్థితిపై పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలని సూచించడమైనది. వాహనం యొక్క ప్రస్తుత రిజిస్ట్రేషన్ వివరాలు, ఇన్సూరెన్స్ స్థితి మరియు ఇతర చట్టపరమైన అంశాలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే, వేలం ప్రారంభానికి ముందే సంబంధిత రవాణా శాఖ అధికారులను సంప్రదించి నిర్ధారించుకోవాలి. వాహనం యొక్క ప్రస్తుత రిజిస్ట్రేషన్ వివరాలు, ఇన్సూరెన్స్ స్థితి మరియు ఇతర చట్టపరమైన అంశాలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే, వేలం ప్రారంభానికి ముందే సంబంధిత రవాణా శాఖ అధికారులను సంప్రదించి నిర్ధారించుకోవాలి. వాహనం ప్రస్తుత రిజిస్ట్రేషన్ వివరాలు, ఇన్సూరెన్స్ స్థితి మరియు ఇతర చట్టపరమైన అంశాలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే, వేలం ప్రారంభానికి ముందే సంబంధిత రవాణా శాఖ అధికారులను సంప్రదించి నిర్ధారించుకోవాలి.

ఇ-వేలం తేదీ మరియు సమయం : 21-05-2026 ది॥ 11.00 గంటల నుండి మ॥ 01.00 గం॥ వరకు

2 ఋణగ్రహీత(ల) పేరు : మెస్సర్స్ అమ్మాన్ ఎర్త్ మూవర్స్, ప్రొప్రయిటర్ : శ్రీ వినమల అమ్మాన్, తండ్రి : విజయ బాబు

మం.	రిజిస్ట్రేషన్ నెం.	కంపెనీ / మోడల్	మోడల్	రిజర్వు ధర	ధరావత్తు
1	AP 39 UL 5284	EICHER PRO/ 6016 N CWC BSIV/ DIESEL/ BUS	2022	Rs. 8,70,000/-	Rs. 87,000/-
2	AP 39 UL 5285	EICHER PRO/ 6016 N CWC BSIV/ DIESEL/ BUS	2022	Rs. 8,70,000/-	Rs. 87,000/-

వాహనములు తనిఖీ చేయు ప్రదేశం: శ్రీరామ్ ఆటోమాల్, గుంటూరు.

ఇ-వేలం తేదీ మరియు సమయం : 21-05-2026 ది॥ 11.00 గంటల నుండి మ॥ 01.00 గం॥ వరకు

బిడ్ పెంపుదల : బిడ్డర్లు వారి ఆఫర్ ధరలను రూ.10,000/-లతో గుణింపులో హెచ్చింపవలసిన.

నియమ నిబంధనలు : 1) వాహనములను "As is where is basis" మరియు " అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం చేయబడును. 2) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనములు అమ్మబడవు. 3) వియయంతమైన పాటదారుడు ఖరీదులో 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో బయానా సొమ్ము జప్తు చేయబడి వాహనము తిరిగి రిజర్వు ధరకు వెళ్లించి మళ్ళీ వేలం నిర్వహించడమైనది. 4) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయబడును, రద్దు చేయబడిన అధికారం కలదు. 7) అమ్మకం యొక్క సమస్తమైన నియమ నిబంధనలు కొరకు, సెక్యూర్డ్ క్రెడిటర్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో పొందుపరిచిన లింక్‌ను క్లిక్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయంత్, వేలం యొక్క వివరములు మెదలగు వారి గురించి సర్వీస్ ప్రొవైడర్ M/s. PSB Alliance యొక్క వెబ్‌సైట్ https://baanknet.com/eauction-psb/bidder-registration లోగల ఫ్రీ ఫోన్ నెం.: 8291220220ను సంప్రదించండి.

గమనిక : అస్తికి గల బిడ్డు ఇ-వేలం ముగిసిన్‌లోపే PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇఎమ్‌డి (Pre-Bid EMD) జమ చేయవలసి. ప్రీ-బిడ్ ఇఎమ్‌డి మొత్తం PSB Alliance బ్యాంక్ ఖాతాలోకి జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మళ్ళీ బిడ్డు యొక్క "వాలిడ్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ వ్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డు చివరి నిమిషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇఎమ్‌డిను ముందుగానే జమ చేసుకోవాలని సూచించడమైనది.

తేదీ : 05-05-2026, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, SBI, SARB, విజయవాడ